# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 171 పేజీలు - 8 గురువారం 15 మే 2025


## జైషే చీఫ్ మసూద్‌కు రూ.14కోట్ల ఎక్స్‌గ్రేషియా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 14:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ ఆపరేషన్ సిందూర్ పేరిట దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో జైషే మహమ్మద్ సంస్థ చీఫ్ మసూద్ అజార్ కుటుంబ సభ్యులతోపాటు అతడి సన్నిహితులు మొత్తం 14 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్ దాడుల్లో చనిపోయిన మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించుకుంది మృతులు ఒక్కొక్కరికి రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించినట్లు సమాచారం.

## పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు



- గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం
- తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి
- జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,మే14:** గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరిత ˇపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో

వివరాలు 2లో



## సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 14:** జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి ఇవాళ 52వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ఇవాళ ప్రమాణ స్వీకారం చేయిం చారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పాల్గొన్నారు. సీజేఐగా బాధ్యతలు స్వీకరించిన తొలి బుద్దిస్టు, రెండో దళిత వ్యక్తిగా ఆయన రికార్డుకెక్కారు. మహారాష్ట్రలోని అమరావతిలో

వివరాలు 2లో

## నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- 12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు



**తొలి అక్షరం/కాళేశ్వరం, మే14:** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ

వివరాలు 2లో

## సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 14:** సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు

వివరాలు 2లో


## ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/మధిర,మే14:** గత పాలకులు పదేళ్లపాటు ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేశారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండల కేంద్రంలో బుధవారం 50 పడకల

వివరాలు 2లో

## రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 14:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ తోపాటు త్రివిధ దళాల అధిపతులు సమావేశమయ్యారు. బుధవారం రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్మును కలిసి, పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులతో ముర్ము సమావేశమైన ఫోటోలను రాష్ట్రపతి వర్గాలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. "డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్, నావికాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్

వివరాలు 2లో



## లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 14:** ఇండియన్ ఆర్మీలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఎందుకు అనుసరించడం లేదని అడిగింది.

వివరాలు 2లో

## పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

- రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?
- మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర?పు చర్య
- నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి??
- బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు
- మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?
- 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



**తొలి అక్షరం/హైదరాబాద్,మే14:** మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా

వివరాలు 2లో

## వరంగల్‌లో అందాల అతివల సందడి

- సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
- వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన



**తొలి అక్షరం/వరంగల్,మే14:** మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడుతూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీమణుల రాకతో వరంగల్ లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ,

వివరాలు 2లో

# సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి

(మొదటి పేజీ తరువాయి)

1960, నవంబర్ 24వ తేదీన ఆయన జన్మించారు. అంబేద్కర్ సూత్రాలను అవలంబించిన కుటుంబంలో ఆయన జన్మించారు. జస్టిస్ బీఆర్ గవాయి తండ్రి ఆర్ఎస్ గవాయి. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాలో ప్రముఖ నేత. బీహార్, సిక్కిం, కేరళ రాష్ట్రాలకు గవర్నర్గా చేశారు.మంగళవారం సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న సీజేఐగా ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం.

# సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు పంపినట్లు తెలుస్తోంది. అయితే, భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారత్ ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని పేర్కొన్నారు.

# వరంగల్లో అందాల అతివల సందడి

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# సమాచార కమిషనర్ల ప్రమాణం

### - అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,మే14:** కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయో ధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్రమాణస్వీకారం చేసారు. వీరిని సిఎం అభినందించారు.

# సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా

**తొలి అక్షరం/హైదరాబాద్,మే14:** ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి

**తొలి అక్షరం/ఆర్మూర్,మే14:**నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ మండలం, చేపూర్ గ్రామ జాతీయ 63వ రహదారి మూలమలుపు వద్ద డిసిఎం వ్యాన్, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు అన్నదమ్ములు



మరణించారు. ఈ ప్రమాదంలో ఆర్మూర్ పట్టణ దోబీగల్లీకి చెందిన కొండూరు అర్జున్ (21) ఘటన స్థలంలో మృతి చెందాడు. కొండూరు నరేంద్ర (19) తీవ్ర గాయాలతో కొనఊపిరితో ఉండగా అంబులెన్స్ ద్వారా హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా, మెట్పల్లి మండలం, పెద్దపురంలో తమ మేనత్త ఇంట్లో శుభకార్యానికి మూడురోజుల క్రితం వెళ్లారు. శుభకార్యం ముగించుకుని బుధవారం స్వగ్రామం తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వా మ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావాలని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజినీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్య్రం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జునసాగర్, శ్రీరామ్సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్దని సీఎం రేవంత్రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

(మొదటి పేజీ తరువాయి)

వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరా లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిం ది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టిం ది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభు త్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక RTC బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

(మొదటి పేజీ తరువాయి)

రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు, మరి వారికి లీగల్ పోస్టులను ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది.భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగీ అనే ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనితో వాళ్లిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నా, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొత్తం 6 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో మహిళలకు 3 పోస్టులు మాత్రమే కేటాయించామని, అందుకే మెరిట్ ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని వారిద్దరూ అన్నారు.వీరి పిటిషన్పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్? మన్మోహన్?లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు, ఇండియన్? ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే మహిళలను ఎక్కువ సంఖ్యలో విధుల్లోకి తీసుకోవడంలో కష్టం ఏముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెబుతోంది. అలాంటప్పుడు మెరిట్ సాధించిన మహిళలకు ఎందుకు పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలకు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.



# ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటింటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద చేసిన ఖర్చు వివరాలను లెక్కలతో సహా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన లబ్ధి వివరాలను తయారుచేసి వివరాలు కూడా వెల్లడిస్తామని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికీ వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆ వివరాలను పూర్తిగా త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఐదేళ్ళలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. అటవీ హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్, పామాయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 34 మంది కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు రూ. 34,03,944 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,వైరా ఎంఎల్ఎ మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతిబాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆర్డిఓ జి. నర్సింహారావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పిఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్లు ఉషా శారద, పున్నం చందర్, ఎంపిడిఓలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..

- **భూకబ్జా కేసులో సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్**
- **దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని షరతులు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, మే 14:** ఆర్మూర్ మాజీ శాసనసభ్యుడు జీవన్ రెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. మొయినాబాద్ ప్రాంతంలో ప్రైవేటు భూమిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టారన్న ఆరోపణలకు సంబంధించిన కేసులో సుప్రీంకోర్టు ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ వ్యవహారంలో దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. గతంలో ఇదే భూ వివాదానికి సంబంధించి జీవన్ రెడ్డి దాఖలు చేసుకున్న పిటిషన్ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. దర్యాప్తు ప్రక్రియకు సంపూర్ణంగా సహకరించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ జీవన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో ఈ పిటిషన్పై విచారణ సందర్భంగా, జీవన్ రెడ్డి తరపున వాదనలు వినిపించిన న్యాయవాది, ఇదే కేసుకు సంబంధించి ఆయన కుటుంబ సభ్యులకు ఇప్పటికే బెయిల్ లభించిందని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.ఇరుపక్షాల వాదనలు విన్న జస్టిస్ పార్థివాలా నేతృత్వంలోని ధర్మాసనం, జీవన్ రెడ్డికి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తుది ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, దర్యాప్తునకు పూర్తిగా సహకరించాలని, విచారణ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు కల్పించరాదని స్పష్టం చేసింది. ఒకవేళ దర్యాప్తునకు సహకరించని పక్షంలో, సంబంధిత విచారణాధికారులు చట్టప్రకారం తగిన చర్యలు తీసుకునేందుకు సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించింది.



## ఎల్లికట్ట గ్రామంలో ఘనంగా దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం


**● ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ ● పాల్గొన్న నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి, ఈటె గణేష్, నరేందర్, నటరాజన్ తదితరులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే14:** రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. గణపతి, శ్రీరామచంద్రమూర్తి, శ్రీ ఆంజనేయస్వామి, కాశీ విశ్వేశ్వర నందీశ్వర, నవగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హిందూ సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ, తమ ఇష్ట దైవాన్ని పూజిస్తే మనశ్శాంతి కలుగుతుందని అభిప్రాయపడ్డారు. గ్రామంలో దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బెంది శ్రీనివాస్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, స్థానిక మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్, నాయకులు వీరేశం గుప్తా, బచ్చలి నరసింహా, యాదయ్య, సంజీవయ్య, శ్రీనివాస్ రెడ్డి, మల్లేష్, రామస్వామి తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఈ ఫలితాలలో సత్తా చాటిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు

**● విద్యార్థులను అభినందించిన ఢిల్లీ వరల్డ్ స్కూల్ యజమాన్యం,ఉపాధ్యాయులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణలోని ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు పదో తరగతి సిబిఎస్ ఈ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచారు. 100 శాతం మార్కులకు గాను ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రభంజనాన్ని సృష్టించారు.డి. నాగ సాయి అన్మిష అనే విద్యార్థిని ఉపాధ్యాయుల ప్రోత్సహం తో ఎంతో కష్టపడి చదివి 92 శాతం మార్కులు సాధించి షాద్ నగర్ ఢిల్లీ వరల్డ్ స్కూల్ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా మరికొందరు విద్యార్థులు వర్షిక రెడ్డి 90 శాతం, సాయి సిద్ధార్థ్ (90 శాతం, రుద్ర 90 శాతం,తపస్వి 88 శాతం,లక్ష్మి తేజస్వి 87శాతం,దీక్షిత 87 శాతం,అంకిత్ యాదవ్ 87 శాతం, వరుణ్ యాదవ్85 శాతం,సాయి చరణ్ 83శాతం, గుండేటి క్షీరజ 81శాతం, బండారి సుదీప 80 శాతం అందరు విద్యార్థులు 100 శాతం మార్కుల సాధించారని పాఠశాల యజమాన్యం మీడియాకు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకి శ్రేయోభిలాషులు అందరికీ పాఠశాల యజమాన్యం పాఠశాల ప్రిన్సిపాల్ అందరిని అభినందించారు. మళ్లీ వచ్చే ఏడాది కూడా విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యా యులకి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యజమాన్యం కోరారు.



## కళ్యాణ మహోత్సవంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో నిర్వహించిన శ్రీ మారెమ్మ తల్లి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం, శ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ కోటమైసమ్మ, శ్రీ ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిననకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య గ్రామ ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రామన్నపేట బిజెపి నూతన మండల కమిటీ ఎన్నిక

**- బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి**



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** బిజెపి పార్టీ రామన్నపేట నూతన మండల కమిటీని మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ప్రకటించడం జరిగినదిఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీకి నూతన ఉత్తేజం తీసుకువస్తామని అలాగే మునుముందు జరగబోయే స్థానిక ఎలక్షన్లలో ప్రతి గ్రామంలో గెలుపే లక్ష్యంగా పోరాడుతామని తెలియజేయడం జరిగింది

## సీబీఎస్ఈ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన ఠాగూర్ హై స్కూల్

**● ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన- రాజేంద్రప్రసాద్ ● ఈ విజయానికి అనునిత్యం కృషిచేసిన ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు- చైర్మన్**






**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణలోని ఠాగూర్ హై స్కూల్ విద్యార్థులు పదో తరగతి సిబిఎస్ ఈ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచారు. 100 శాతం మార్కులకు గాను ఉత్తమ ప్రతిభను కనబరిచి ప్రభంజనాన్ని సృష్టించారు.శ్రేషత్ సింగ్ అనే విద్యార్థిని ఉపాధ్యాయుల ప్రోత్సహం తో ఎంతో కష్టపడి చదివి 98.6 శాతం మార్కులు సాధించి షాద్ నగర్ టౌన్ టాపర్ గా నిలిచిందు.అదేవిధంగా మరికొందరు విద్యార్థులు ప్రతిక్య జెహ 97.2 శాతం, క్రీతి ఆర్యా 97.0 శాతం, జోహైబ్ శారీ 96.8 శాతం,ప్రణవి 95.8 శాతం,సంజన 95.8 శాతం అందరు విద్యార్థులు 100 శాతం మార్కుల సాధించారని పాఠశాల యజమాన్యం మీడియాకు తెలిపారు. పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకి పాఠశాల యజమాన్యం పాఠశాల చైర్మన్ రాజేంద్రప్రసాద్ అందరిని అభినందించారు. మళ్లీ వచ్చే ఏడాది కూడా విద్యార్థులు అందరూ ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకి వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల యజమాన్యం కోరారు.షాద్ నగర్ పట్టణంలో (గత 30 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తయారుచేసి దేశ విదేశాల్లో స్థిరపడిన వాళ్ళను బాలికలు ఠాగూర్ విద్యార్థు లు లు చైర్మన్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో అంకుటిత దీక్షతో పట్టుదలతో ముందుకు వెళుతున్న విద్యాసంస్థ అదే విధంగా షాద్ నగర్‌లోని బాలికలకు ప్రత్యేక పాఠశాల ఉండాలని దేశంతో మొట్టమొదటిసారిగా షాద్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ బాలికల ఉన్నత పాఠశాల వివేకనంద బాలికల ఉన్నత పాఠశాలను వారు గత విద్యా సంవత్సరం తీసుకోవడం జరిగింది. ఐదవ తరగతి నుంచి పదో తరగతి అడ్మిషన్ జరుగుతున్నాయి. రాఘవేంద్ర కాలనీ లో కావున వివేకానంద బాలికల ఉన్నత పాఠశాల రాఘవేంద్ర కాలనీ లో ప్రతిభ మహిళా కళాశాల షాద్ నగర్ ఐదో తరగతినుండి 10వ తరగతి వరకు అడ్మిషన్ లు ప్రారంభమయ్యాయి సంప్రదించవలసిన నెంబర్లు 9493214272 8074894524

## పేదల పెళ్లికి అండగా కాంగ్రెస్..

**● షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్..**

**● 190 మంది మహిళలకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** పేదింటి పెళ్లికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు బుధవారం నాడు షాద్ నగర్ పట్టణంలో 190 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు సుమారుగా కోటి తొంబై లక్షల ఇరవైరెండు వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు మహిళలను అన్ని రంగాల్లో ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని అన్నారు కళ్యాణ లక్ష్మి చెక్కులను తీసుకున్నాం లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల తహశీల్దార్ పార్ధసారథి ఫరూక్ నగర్ మండల ఎంపీడీవో బన్సీలాల్ అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** ప్రభుత్వ జూనియర్ కళాశాల షాద్ నగర్ లో 1990-92 బ్యాచ్ విద్యార్థులు 35 సంవత్సరాల తరువాత మళ్ళీ కలుసుకుని ఆనాటి స్మృతుల్ని నెమరువేసు కున్నారు. కాలేజీ కొత్త భవనం నిర్మాణం జరుగుతున్న సందర్భంగా పాత బిల్డింగ్ ను మళ్ళీ చూడలేమని, తరగతి గదులన్నీ తిరిగి చూసుకున్నారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ని కలిసి ఒక్కొక్కరూ పరిచయం చేసుకున్నారు. బ్యాచ్ తరపున కాలేజీకి ఏదైనా వస్తురూపేణా వితరణ చేస్తామని ప్రిన్సిపాల్ కి తెలిపారు. ఈ సమ్మేళనంలో జివ్వ సుధాకర్, జూపల్లి చంద్రశేఖర్, ఆశీర్వాదం, హరిశ్వర్ ముకుందరెడ్డి,టంకసాల శ్రీనివాస్,బండ శ్రీనివాస్,జస్ట్ గౌడ్,రాజేందర్, బాస వరలక్ష్మి, మాధవిలత, నాగవల్లి కొట్టె ప్రసన్న,శ్రీలత అరుణ,వసుధ,స్వర్ణలత,గడ్డం మాధవి,సుజాత, మాధవి,రామలక్ష్మి, మంజు, జివ్వ మాధవి, ప్రభావతి జ్యోతి రేఖ హాజరీ,వనజ పాల్గొన్నారు.

## బిజెపి మండల పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు

**● బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రామన్నపేట జంగిలి సత్యనారాయణ యాదవ్**



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** నాపై నమ్మకం ఉంచి రెండవసారి నాకు బీజేపీ మండల పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ బిజెపిలో నా రాజకీయ ప్రస్థానంజంగిలి సత్యనారాయణ యాదవ్ అనే నేను మారుమూల గ్రామమైన ఉత్తటూరు గ్రామం లో నాకు ఊహ రోజు నుంచిబిజెపి కార్యకర్తగా పనిచేస్తున్న సమయంలో మారుమూల గ్రామం నుంచి మొదటిసారిగా 2020 సంవత్సరంలో బిజెపి మండల ఓబీసీ ఉపాధ్యక్షుడిగా 2021 నుండి 23 వరకు బిజెపి ఓ బి సి మండల ఉపాధ్యక్షునిగా అవకాశం నాటి మండల అధ్యక్షుడు శివకృష్ణ బిజెపి మండల పార్టీ నన్ను నియమించినారుతర్వాత కాలంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిగా 2023 నుంచి20 25 వరకు (పల్లపు దుర్గయ్య మండలాధ్యక్షుడు) బిజెపి మండల పార్టీ నన్ను నియమించినారురెండవసారి ప్రస్తుతం బండ మధుకర్ రెడ్డి అధ్యక్షతన రెండవసారి మండల ప్రధాన కార్యదర్శిగా మారుమూల గ్రామమైన ఉత్తటూరు గ్రామం నుంచి నన్ను నియమించినందుకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియోజకవర్గం ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్యకి స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య కి జిల్లాకార్యదర్శి తాటి పాముల శివకృష్ణకిమండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డికినాపై నమ్మకం ఉంచిన ప్రతి బిజెపి పార్టీ కార్యకర్తకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ నాకు పార్టీలో ఇంత గొప్ప అవకాశం ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తానని మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను

## ఆర్ఎంకి డిప్యూటీ ఆర్ఎంకి ప్రత్యేక ధన్యవాదాలు

**- ఎండి ఫజల్ బెగ్ టిడిపి మండల అధ్యక్షులు రామన్నపేట**




**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** రామన్నపేట టు చౌటుప్పల్ బస్సు గురించి డిప్యూటీ ఆర్ఎం కి ఉత్తరంరామన్నపేట టిడిపి పార్టీ నుంచి లెటర్ రాసాము పంపించిన లెటర్ చదివి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ లెటర్ ను దానికి జతపరిచి బస్సు పాత టైమింగ్స్ ప్రకారం నడిచే విధంగా చర్యలు తీసుకున్నారు బుధవారం రోజు నుంచి బస్సు యధావిధిగా నడిపిస్తామని ఉదయం ఫోన్లో డిప్యూటీ ఆర్ ఎం చెప్పడం జరిగింది. వారు అన్నమాట ప్రకారంగా బస్సు బుధవారం పాత టైమింగ్స్ ప్రకారం నడిచింది మేము ఇచ్చిన లెటర్ కి స్పందించినందుకు డిప్యూటీ ఆర్ఎం కి, స్పందించిన ఆర్ఎం కి రామన్నపేట మండల టిడిపి పార్టీ తరఫున మండల అధ్యక్షులు ఎండి ఫజల్ బేగ్ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ప్రభుత్వ కళాశాలలో చవివే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలి

**● ప్రభుత్వం జూనియర్ కళాశాల నిర్మాణానికి 11.0 లక్షలు విరాళం**


**● విరాళం అందించిన బింజుసారియా ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం**



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 14:** షాద్ నగర్ పట్టణంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో ఉన్న బింజుసారియా ఇస్పత్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ యాజమాని వినోద్ కుమార్ జి కేడియా తన తండ్రిగారైన భన్వరీ లాల్ జి జ్ఞాపకార్థం 11.0 లక్షల రూపాయల విరాళాన్ని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అందించారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాని వినోద్ కుమార్ జి కేడియా మాట్లాడుతూ.. ప్రభుత్వ కళాశాలలో చవివే పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యంతో కళాశాల నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోముల బసప్ప, హితేష్ కేడియా తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు గౌరాయపల్లి ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఆ తల్లి ఆశీస్సులు ఉండాలని శుభసంతోషాలతో గ్రామ ప్రజలు ఉండాలని ఆ తల్లి దీవెనలు ఎల్లవేళలా మీపై ఉండాలని కోరుకుంటూ ఈ బోనాల పండుగ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం కమిటీ సభ్యులందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.





# విశిష్టత కార్డులు రైతులకు తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి నాగరాజు**

**తొలి అక్షరం/నెక్కొండ మే 14:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని పంచరలో రైతులకు విశిష్టత కార్డుల యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరిగింది. రాబోయే రోజుల్లో ప్రతి రైతుకు విశిష్ట కార్డు రైతులకు ముఖ్యమని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర లో రైతు విశిష్ట కార్డుల రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న, మండల వ్యవసాయ అధికారి నాగరాజు అన్నారు. రాబోయే రోజుల్లో ప్రధానమంత్రి కిసాన్ యోజన తో పాటు ఎరువులు విత్తనాలు కొనుగోలు కేంద్రాల్లో పంటలు అమ్ముకున్న రోజున ఈ విశిష్టత కార్డు ప్రభుత్వం తప్పనిసరి అనే విధానాన్ని కల్పించ నున్నదని , కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నూతన విధానాన్ని రైతుల కోసం ప్రవేశపెట్టిందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రైతు విశిష్టత రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఆయన అన్నారు, కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి వసంత, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్న ట్రేడర్ షాపును ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** రామన్నపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతన్న ట్రేడర్స్ షాపును ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

## వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బుధవారం రోజున టీఆర్ఎస్వీ నాయకుడు శేఖర్ మరియు గొల్లగుడెం గ్రామస్థుల వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్.

## వంగపల్లిలో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించిన డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో బుధవారం రోజున ఎస్ఎన్ఎల్ఎస్ గార్డెన్లో వివాహ వేడుకలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి.

# మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవన్న జన్మ దిన వేడుకలు



**తొలి అక్షరం/చెన్నారావుపేట మే 14:** మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవన్న జన్మదిన వేడుకలను చెన్నారావుపేట మండల కేంద్రంలోని మాదిగ జేఏసీ నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి నర్మేట యాదగిరి మాదిగ జేఏసీ డివిజన్ ముఖ్య సలహాదారు పెద్దలు బర్ల దేవదాసు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుడు మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మాన్యులు డాక్టర్ పిడమర్తి రవన్న మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని గల్లి నుంచి ఢిల్లీ దాకా ఎన్నో పోరాటాలు చేసి తొమ్మిది శాతం రిజర్వేషన్ సాధించిన ఘనత రవన్న కె దక్కుతుంది అన్నారు మరిన్ని ఉన్నత పదవులు పొంది మాదిగ జాతి కోసం జనాభా దామాషా ప్రకారం వాటాల వారీగా కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ గౌరవ అధ్యక్షులు కన్నం ప్రభాకర్ ,మాదిగ జేఏసీ మండల ఉపాధ్యక్షులు ఆర్కాల రాజు, జంగిలి ఏసోబు, యూత్ అధ్యక్షులు మాదాసి ప్రవీణ్, మాదిగ చేసి గ్రామ కార్యదర్శి టేకుల కుమారస్వామి, ఆకుల పెల్లి అనిల్, పైసా లక్ష్మణ్ , వెంకటాద్రి ,తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేట మండల వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని రైల్వే గేట్ కాటమయ్య గుడి దగ్గర ఉదయం 10 గంటలకు బుధవారం వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.రామన్నపేట మండల నూతన సంఘం అధ్యక్షుడు ఒంటెద్దు రమేష్ రామన్నపేట, ఉపాధ్యక్షుడు చిందం భిక్షం తుమ్మలగూడెం, ప్రధాన కార్యదర్శి శ్యామల కృష్ణ కొమ్మాయిగూడెం , జాయింట్ సెక్రెటరీ శ్యామల బాలకృష్ణ బోగారం , కోశాధికారి శ్యామల నాగరాజు రామన్నపేట , ఎగ్జిక్యూటివ్ మెంబర్ చిందం మంగయ్య లక్ష్మాపురం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్యామల బాల మల్లేష్ తుమ్మలగూడెం , క్రమశిక్షణ కమిటీ సభ్యులు శ్యామల గణేష్ తుమ్మలగూడెం , ఒంటెద్దు ఆనంద్ రామన్నపేట , ఎన్నుకోవడం జరిగింది. అనంతరం సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ సంఘానికి ముందుకు తీసుకెళ్లి తన వంతు అహర్నిశలు కృషి చేస్తానని సంఘం అభివృద్ధి కోసం తోడ్పడుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశరాజ్ సభ్యులు శ్యామల బుచ్చయ్య, శ్యామల శంకరయ్య,శ్యామల సత్తయ్య,ఒంటెద్దు బక్కయ్య,చిందం సత్తయ్య,శ్యామల నరసింహ,బండారు దుర్గయ్య,ఒంటెద్దు మారయ్య,శ్యామల మహేష్,ఒంటెద్దు శ్రీశైలం,ఒంటెద్దు బాలకృష్ణ,శ్యామల నాగమూర్తి,బండారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ వంగల శ్రీశైలం కుమారుడు సాయినాథ్ – బాల గాయత్రిల వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.వీరివెంటా మండల కాంగ్రెసు పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేయవద్దు

**• యదాద్రి భువనగిరి జిల్లా ఎన్ఎస్యూఐ**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఎలాంటి షరతులు లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వాలని బుధవారం జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారికి ఎన్ఎస్యూఐ నాయకులు సురుపంగ చందు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సురుపంగ చందు మాట్లాడుతూ సెమిస్టర్ రెగ్యు లర్, బ్యాక్లాగ్ పరీక్షలకు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను తీవ్ర ఆందోళనలకు, ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కళాశాలలో చేర్చుకునేటప్పుడు ఎలాంటి ఫీజులు ఉండవని కేవలం పరీక్ష ఫీజు మాత్రమే చెల్లించాలని చెప్పి నేడు అదనపు ఫీజు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని, హాల్ టికెట్లు ఎందుకు ఇవ్వరు అని విద్యార్థులు యాజమాన్యాలను అడిగితే వారిపై అహంకారపు దూషణలకు పాల్పడుతున్నారని, ప్రైవేటు డిగ్రీ కళాశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల దగ్గర నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, దీనివలన పేద విద్యార్థులు డిగ్రీ పరీక్షలకు దూరం అవుతున్నారని, వీటిపై అధికారులు దృష్టి సారించి విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని ఎన్ఎస్యూఐ పక్షాన కోరడం జరిగిందని అన్నారు.

# మృతురాలి కుటుంబానికి కేహెచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆర్థిక సహకారం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం)మండల కేంద్రంలో కదిరే గౌరమ్మ అకాల మృతి చెందడంతో కేహేచ్ఛ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహకారం మండల నాయకుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మరియు తాజామాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, కో,రే బిక్షపతి, కోరే వెంకన్న, నాతి రాజు గౌడ్, బూడిది స్వామి, ఎలిమినేటి ఎలంధర్, బూడిది స్వామి గౌడ్, మాద సత్తయ్య, మజ్జిగ రాంబాబు, గట్టు శంకర్, కొండపల్లి అబ్బ సాయిలు, సోలిపురం శ్రీనివాస్ రెడ్డి, కోల లక్ష్మయ్య, గట్టు నరసింహ, గట్టు దశరథ, ఇంజము నరసింహ, కదిరి నవీన్ గట్టు విశాల్, లోడి ప్రదీప్, గంగారపు రాజు, గట్టు పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ర్యాంకులతో జీనియస్ విద్యార్థుల ప్రభంజనం

**• విద్యార్థులను అభినందించిన పాఠశాల యాజమాన్యం**






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే14:** సీబీఎస్ఈ బోర్డు మంగళవారం రోజున ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జీనియస్ హై స్కూల్( సి బి ఎస్ ఈ )చెందిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచి తమ సత్తా చాటారు.ఈ సందర్భంగా బుధవారం రోజున పాఠశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన అభినందన సమావేశంలో కరస్పాండెంట్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి, చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్ జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి, మెమొంట్ అందజేసి అభినందనలు తెలిపారు.అనంతరం పలువురు మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు అన్ని వసతులతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందిస్తూ నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తూ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలచి రాష్ట్రస్థాయిలో కూడా రాణిస్తున్నామని అన్నారు. 69 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 12 మంది విద్యార్థులు 400 పైగా మార్కులు, 57మంది విద్యార్థులు 300 పైగా మార్కులు సాధించారని,నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన ఏకైక విద్యాసంస్థ జీనియస్ పాఠశాల అని అన్నారు. నిరంతరం విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే మా యొక్క లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పడాల శ్రీనివాస్, డైరెక్టర్ తోట శ్రీధర్, ప్రిన్సిపల్ బి స్వర్ణలత, అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ప్రభుత్వ భూములను ఆక్రమించాడానికి ప్రయత్నాలు

**• ప్రభుత్వ భూములను కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**• బిజెపి మండల అధ్యక్షుడు గూధే మదుసుదన్ యాదవ్**

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని గ్రామాలలో ప్రభుత్వ భూములను కొంతమంది ఆక్రమించడానికి ప్రయత్నం చేస్తున్నారని వాటిని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉందని పాఠశాలలు మూసి వేయించారని,అదేవిధంగా దేవాలయాల పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలలో సరైన హద్దులు లేకపోవడం వల్ల కొంతమంది ఆక్రమించడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. భూముల ధరలు ఆకాశమంతట ఉండటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు కూడా ప్రభుత్వ భూములపై కన్నేశారని అన్నారు. ఇప్పటికైనా భూములను కాపాడే విధంగా అధికారం యంత్రాంగం చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి మండల మాజీ ప్రధానకార్యదర్శి రాధారపు మల్లేశం, బిజెపి మండల నాయకులు గుంటి సతీష్, లేలెల్ల బాల నరసయ్య, నల్ల పోగుల వెంకటేష్, బత్తిని సతీష్, నాయిని ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# పీజీ సెమిస్టర్ ఫలితాల్లో జాగృతి విద్యార్థుల ప్రభంజనం

- యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థికి గోల్డ్ మెడల్ తో పాటు ఘనంగా సన్మానించిన కళాశాల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి టౌన్మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇటీవల ప్రకటించిన పీజీ ( ఎమ్మెస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీ ) ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో 9.91 జిపిఏ మార్కులతో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థిని నారా భానుశ్రీ యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.మరియు ఈ ఫలితాలలో సంద్ర జయంతి 9.73, గడ్డం శివప్రసాద్ 9.55, చిలుకూరి భావన9.45, మట్ట అనూష 9.45, నిమ్మని మానస 9.45 వంటి అత్యుత్తమ జి పి ఎ మార్కులు సాధించారు. వీరితోపాటు తొమ్మిది మంది విద్యార్థులు 9 కంటే ఎక్కువ జీపి ఎ లు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ ఏర్పాటుచేసి మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ శాలువాతో సత్కరించి, గోల్డ్ మెడల్ మరియు మెమొంటో అందజేసి అభినందించి, శుభాకాంక్షలు తెలిపిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి సూర్యనారాయణ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ అత్యుత్తమ ఫలితాలు సాధించడం జాగృతి కళాశాలకు ఒక మంచి సాంప్రదాయంగా మారిందని తెలియజేశారు. డిగ్రీలోనే కాకుండా పీజీలో కూడా విద్యార్థులను యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభవంతులుగా తయారు చేయడంలో జాగృతి అధ్యాపకుల పాత్ర ఎంతో ఉందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె బాలకృష్ణారెడ్డి, కళాశాల కరెస్పాండెంట్ ఎస్ మల్లేశం , డైరెక్టర్ డా. కె. నాగేందర్, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి , అకాడమిక్ మిక్ కోఆర్డినేటర్ నవీన్, పీజీ హెచ్ ఓ డి బి. ఎల్మా రెడ్డి, పీజీ ఇంచార్జ్ బి సుధా మరియు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడి పాపయ్య కుమారుడి రిసెప్షన్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మేడి పాపయ్య కుమారుడి వివాహ విందు వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు క్యాసాగల్ల రమేష్, అశోక్, రమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుంది

- కాటమయ్య రక్షణ కవచాలు కిట్స్ పంపిణీ చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్...




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 14:** అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తూ ఉంటుందని వారి సంక్షేమం కోసం అధిక నిధులు పథకాలను మంజూరు చేస్తుందని అన్నారు, ఎమ్మెల్యే మురళి నాయక్, బుధవారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమం కోసం పూర్తిస్థాయి సబ్సిడీతో అందించే కాటమయ్య రక్షణ కవచం కిట్స్ మహబూబాబాద్ పట్టణంలోనీ మహబూబాబాద్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓబిసి, అగ్రవర్ణాల పేదలు , ప్రతి ఒక్కరికి ప్రజా సంక్షేమం పై దృష్టి సాధించి వారికి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ నిత్యం వారి తోడుగా ఉంటుందని అన్నారు,గీతా కార్మికులు వృత్తిలో భాగంగా తాటి చెట్లల నుండి ప్రమాదవశాత్తు పడి చనిపోవడం, అంగవైకల్యం జరగడం తరచూ జరుగుతుందని, అలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో ఈ కాటమయ్య కిట్లను (100) పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కిట్లను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, ఎక్సైజ్ సూపరిడెంట్ కిరణ్ కుమార్, ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్స్, గీతా కార్మికులు సంబంధిత విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పిఎసిఎస్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పారా లీగల్ వాలంటీర్స్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశానుసారం బుధవారం రోజు(తేదీ:14-05-2025)నాడు మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో ఆత్మకూర్(ఎం )మండలంలోని రహీమ్ ఖాన్ పేట పిఎసిఎస్ మోత్కూర్ వారి యొక్క వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రంను పారా లీగల్ వాలంటీర్ లు కానుగంటి శ్రీశైలం,కురిమేటి యాదయ్యలు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. అక్కడ తూకం(కాంట) పని తీరును పరిశీలించడం జరిగింది. రైతులు పంట కొనుగోలు రశీదులు, ట్రక్ షీట్ బుక్ లను పరిశీలించడం జరిగింది. అక్కడ మార్కెట్లో రైతులు నష్టపోతున్న తీరును హమాలీ ఛార్జ్ 50-00 రూపాయలు వసూలు చేస్తున్నారని, అక్కడ తాగు నీటి సౌకర్యం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని గమనించటం జరిగింది. ధాన్యము తరలించేందుకు లారీలు అదనంగా పంపించి తొందరగా దిగుమతి చేసుకోవాలని మిలర్లతో ఫోన్లో మాట్లాడారు. రైతులకు జరిగే నష్టాన్ని గమనించి వారికి తెలియజేసి రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. దీనిపై పూర్తి వివరాలతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారికి నివేదిక అందజేయడం జరుగుతుందని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ కుమారుడి రిసెప్షన్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ కుమారుడి రిసెప్షన్లో పాల్గొన్న ఆత్మకూరు(ఎం) మండలం బిఆర్ఎస్ నాయకులు బీసు చందర్ గౌడ్, యాస ఇంద్రారెడ్డి, గడ్డం దశరథ గౌడ్, గట్టు విశాల్, లోడి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలకు వ్యతికంగా వ్యవహరిస్తున్న గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు

- ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను వెంటనే తొలగించాలి: వరిపల్లి అనిల్ కుమార్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 14:** మహబూబాబాద్ జిల్లాలోని రాజులకొత్తపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో తీవ్రమైన అక్రమాలు చోటు చేసుకున్నాయని సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ వరిపల్లి అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా, గ్రామ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అన్యాయం చేస్తున్నారని ఆయన తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, పథకానికి అర్హులైన నిజమైన నిరుపేదలను విస్మరించి, తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల పేర్లను తుది జాబితాలో చేర్చడం ద్వారా అసలు నిరుపేదలైన లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. “కమిటీ సభ్యులే ఇలా వ్యవహరిస్తే, నిరుపేదలకు దిక్కెవరు?” అంటూ ఆయన ప్రశ్నించారు.ఈ విషయాన్ని త్వరలో గృహ నిర్మాణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు. గ్రామ ప్రజలు కూడా ఈ వ్యవహారంపై అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులను తక్షణమే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# శిక్షణ ద్వారా నైపుణ్యత అభ్యసన సామర్థ్యం పెంపందించుకోవాలి

- గుణాత్మక విద్య నైపుణ్యత శిక్షణా తరగతులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో మే 14:** గుణాత్మక విద్య శిక్షణ ద్వారా విద్యార్థులకు తరగతి గదుల్లో అభ్యాసన భయం పోగొట్టి మరింత ఫలితాలు, ప్రతిభ చాటుకునేలా విద్యార్థులను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు బుధవారం అనంతరం మోడల్ స్కూల్లో 274 మంది ఉపాధ్యాయులతో జరుగుతున్న ఉపాధ్యాయ నైపుణ్యత శిక్షణ తరగతులను. కలెక్టర్ పరిశీలించి, పలువురు ఉపాధ్యాయులను పాఠశాలలో జరుగుతున్న బోధన అంశాలపై సవివరంగా ప్రశ్నించారు. ఉపాధ్యాయులు ఏ విధంగా పనిచేస్తే మరింత మెరుగైన విద్య అందించవచ్చు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల విద్యార్థులపై ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు.కొత్తగూడ మండలంలోని ఓ పాఠశాల ఉపాధ్యాయిని విద్యార్థులు స్కూల్స్ కు సరిగా హాజరు కాకపోవడంతో గణితం, ఆంగ్ల బాషా నైపుణ్యత సాధించలేకపోతున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్ల భాష,గణితం సబ్జక్ట్స్ పై విద్యార్థులకు మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లో లెర్నింగ్ లెవెల్ పెంపొందించాలని ప్రత్యేక తరగతులు తీసుకోవాలని తెలిపారు.తెలుగు లాంటి లాంగ్వేజ్ పరీక్షల్లో విద్యార్థులు వెనుక పడకుండా చూసుకోవాలి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు సాధించిన అత్యుత్తమ ఫలితాలకు అనుసరించిన పద్ధతులు 7,8,9 తరగతులలో అనుసరించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్జేడి సత్యనారాయణ,జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ సి జి శ్రీరాములు, ప్రోగ్రాం అధికారులు చంద్రశేఖర్ ఆజాద్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీర్ల శంకర్ జన్మదినోత్సవం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సోదరుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీర్ల శంకర్ జన్మదనోత్సవం సందర్భంగా బుధవారం ఆయనను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన సోదరుడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కుటుంబ సభ్యులు, తుర్కపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ ఛైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్, ఆలేరు మండలం తూర్పుగూడెం గ్రామానికి చెందిన గుండు నర్సింహా గౌడ్,తదితరులు జన్మదినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబాను సన్మానించిన ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో మండలంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జెండా ఆవిష్కరణ, మహావీరుల జయంతి ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్ మనోహర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి రమేష్ మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు రవీందర్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ చేతుల మీదుగా మొహమ్మద్ షానూర్ తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులను సన్మానించడం జరిగింది.

# యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్తె వివాహానికి హాజరైన ఆలేరు కాంగ్రెసు నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కుమార్ యాదవ్ కుమార్తె కళ్యాణోత్సవానికి హైదరాబాద్ బి.యన్. రెడ్డి నగర్ లోని బి. డి. ఆర్. గార్డెన్లో హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ ఏజాజ్, ఆలేరు ఒకటో వార్డ్ కౌన్సిలర్ చింతలఫణి శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ కట్టే గుమ్ముల సాగర్ రెడ్డి, భయ్యా జ్ఞానేందర్ ,తదితరులు పాల్గొన్నారు.ద

# యాదగిరిగుట్ట ఏసీపీ రమేష్ కూతురు వివాహానికి హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ఏసీపీ పల్లెపల్లి రమేష్ కుమార్ యాదవ్ కూతురు హర్షిత-రవితేజల వివాహ వేడుకలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించిన తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. వీరివెంటా కాంగ్రెసు నాయకులు ఉన్నారు.





## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం కాంగ్రెసు పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జినుకల కనకయ్య బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినారు.

## నూతన సమాచార కమిషనర్‌గా నియమితులైన బోరెడ్డి అయోధ్య రెడ్డిని కలిసిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల ముద్దుబిడ్డ బోరెడ్డి అయోధ్య రెడ్డి నూతన సమాచార కమిషనర్ గా నియమితులైన సందర్భంగా వారిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా.

## ఎండీ రియాజ్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో,మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్ తల్లి అనారోగ్య కారణంగా కొద్దిరోజుల క్రితం మరణించగా వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, వార్డు అధ్యక్షుడు కటకం మల్లేష్, మైనార్టీ నాయకులు ఎండి ఫయాజ్, నర్సింలు, రంజిత్ టింకు పాల్గొన్నారు.

## కొరటీకల్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు

### - హాజరైన కలెక్టర్ హనుమంతరావు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే14:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కొరటికల్ గ్రామంలో బుధవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరై సదస్సును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,డిప్యూటి తహసీల్దార్ సయ్యద్ సఫీయోద్ధీన్, రెవెన్యూ అధికారులు,రెవెన్యూ సిబ్బంది రవి, నవనీత, సాయిలు, నరేష్,నాగార్జున,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి బండ్లు తిరిగే కార్యక్రమం

- భారీ సంఖ్యలో కదిలి వచ్చిన భక్తులు
- ఆలయాలలో భక్తులు కిటకిట

**తొలి అక్షరం/నరసింహుల పేట మే 15:** మండల కేంద్రంలోని కపిలగిరి గుట్టపై వేంచేసిన శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో లక్ష్మి నరసింహస్వామి చెంచులక్ష్మి, ఆదిలక్ష్మిల కళ్యాణం మంగళవారం రాత్రి పున్నమి వెన్నల నడుమ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నరసింహస్వామి ధర్మకర్తల పాలమండలి, శ్రీ యోగనంద నరసింహస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.బుధవారం ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి బండ్లు" అంటే, లక్ష్మీ నరసింహ స్వామిని ప్రతిష్టించిన బండ్లను అత్యంత వైభవంగా, అంగరంగ విలసితంగా, శోభాయమానంగా చేయడం. ఈ పండుగలో, లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలను బండ్ల మీద ఉంచి ఊరేగింపులు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులు ప్రజలందరూ కలిసి పాల్గొనే ఒక పవిత్రమైన వేడుక.దీన్ని మరింత వివరణతో ఇలా చెప్పవచ్చు: **బండ్ల ఊరేగింపు:** లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలను అందంగా అలంకరించిన గరుడ వాహనం మీద ఉంచి ఊరేగింపులు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులు గ్రామం అంతటా తిరుగుతూ ప్రజలందరికీ స్వామివారిని దర్శనం కల్పిస్తాయి.వైభవంగా: ట్రాక్టర్లు ఆటోలు బైకులు బండ్లను అలంకరించడానికి రంగురంగుల లైట్లు, పువ్వులు, ఇతర అలంకరణలు









ఉపయోగిస్తారు. అలాగే, డప్పులు, ఇతర సంగీత వాయిద్యాలను కూడా ఉపయోగిస్తారు.**పవిత్రమైన వేడుక:** ఇది భక్తులకు స్వామివారిని దర్శించుకునేందుకు మరియు వారి నమ్మకాన్ని చాటుకునేందుకు ఒక పవిత్రమైన వేడుక. **ప్రజల భాగస్వామ్యం:** ఈ ఊరేగింపులో గ్రామంలోని ప్రజలందరూ కలిసి పాల్గొంటారు. కొంతమంది భక్తులు స్వామివారికి నమస్కరించి, మొక్కులు చెల్లిస్తారు.**ప్రజలకు ఆనందం:** ఈ ఊరేగింపులు ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తాయి మరియు ఒకరినొకరు మరింతగా కలుసుకునేందుకు సహాయపడతాయి. 200 సంవత్సరాలు కలిగిన లక్ష్మీనరసింహస్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతున్నది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కుమార చార్యులు. యోగా లక్ష్మీనరసింహస్వామి సభ్యులు బండి రమేష్. శేష్ కుమార్. ఇమ్మడి నవేష్ కుమార్ . ప్రేమ్ కుమార్. వివిధ గ్రామాల నుంచి భక్తులు పలు సంఘాల నాయకులు ఈ కార్యక్రమానికి పాల్గొన్నారు

# ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండావిష్కరణ








- రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్

**తొలి అక్షరం/రామన్నపేట మే 14:** రామన్నపేట సబ్ డివిజన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం మహా బైక్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు.మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద విద్యుత్ ఎస్సీ , ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్యామ్ మనోహర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ రమేష్ మేడి ముఖ్య అతిథులుగా పాల్గొని రాష్ట్ర అధ్యక్షులు ఆవిష్కరణ,రాష్ట్ర సెక్రటరీ జనరల్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చింతపల్లి సూర్య నారాయణ అధ్యక్షతన జేపీ గార్డెన్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ భారత దేశ కార్మిక ఉద్యమానికి, ప్రత్యేకించి నిమ్నజాతి ఉద్యోగుల సముచిత జ్ఞాన ప్రభావితానికి డా? బి. ఆర్. అంబేద్కర్ ఇలా అన్నారు. ప్రతి మానవుడు ఒక మహోత్తరమైన ఆశయం కోసం జీవిస్తూ తన మేధాశక్తి అంతా అందరికి వినియోగించాలి తన ఆశయం సిద్ధించేంత వరకు శ్రద్ధాశక్తులతో, పట్టుదలతో పనిచేయాలి. అలాంటి కార్యదీక్ష పట్టుదలతోనే ఈనాడు మానవుడు ఎన్నో విజయాలను సాదించగలుగుతున్నాడు. మానవునికి సత్ప్రవర్తన చాలా ముఖ్యం గుణవంతుడు కానివాడెంతటి విద్యావంతుడైనా నిష్ప్రయోజనమే సౌశీల్యతలేని విద్య నిరుపయోగమే. కార్మిక రంగంలో నిమ్న జాతీయులకు ప్రత్యేక సమస్యలున్నవి. అందుచేత వారు ప్రత్యేక సంఘంగా ఏర్పడి తీరాలి. తమ ప్రత్యేక సమస్యలను సంఘం ద్వారా పరిష్కరించుకుంటూ సాధారణ సమస్యలను సహచర సంఘంతో కలిసి పని పరిష్కరించుకోవచ్చు సాంఘీక పరిణామం జరగందే రాజకీయ పరిణామం జరగదు. నిమ్న జాతీయులు నేదు ఎదుర్కొంటున్న సాంఘిక, రాజకీయ, కార్మిక సమస్యల దృష్ట్యా వారు బహుముఖ పోరాటం సాధించాల్సి వుంది మన విజయం మన సంఘటిత శక్తి పైనే ఆధారపడి వున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే. చంద్రయ్య,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కే.రవీందర్,కంపెనీ అధ్యక్షులు పి.ఆనంద్ బాబు, కంపెనీ ప్రధాన కార్యదర్శి జి.బీచుపల్లి,వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ, అడిషనల్ సెక్రెటరీ సోమ్లా నాయక్ ,యాదాద్రి భువనగిరి జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఆర్. సుధీర్ కుమార్,ఎస్ఏఓ కే హరీష్ కుమార్, డిఈ చౌటుప్పల్ డి ఎస్ .మల్లికార్జున్ గౌడ్,డిఈ భువనగిరి ఎస్. వెంకటేశ్వర్లు, రీజినల్ ప్రెసిడెంట్ ఎమ్.ఆర్.రవిందర్,రీజినల్ సెక్రెటరీ బొట్ల రాజేశ్వర్,డివిజన్ సెక్రెటరీ ముత్యాల బిక్షపతి,డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య, వంగాల మల్లేశం,శ్రీనివాస్,దుర్గయ్య,కే నరసింహ,యం.లింగం,కే. కృష్ణవేణి,డి అశోక్ ,చుక్క భాస్కర్,కే. సైదులు,డి అశోక్ కుమార్,బి కిరణ్,ఈ శ్రీనివాస్, డి .బాబు, ఎం శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాలు హర్షులకు..మొండిచెయ్యి..

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లుకల్పించాలి...
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ ..
- భారీ ర్యాలీ.. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా..

**తొలి అక్షరం/నెల్లికుదురు/మే 14:**ఇందిరమ్మ ఇళ్లు అర్హులకు మొండిచేయే మిగిలిందంటూ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా. బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం ఎంపీడీవో బాలరాజు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ,అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు కల్పించాలని ఇండ్ల కేటాయింపులో రాజకీయ నాయకుల జోక్యం పదేళ్ల టిఆర్ఎస్ పాలన అవినీతి కార్యక్రమాలతో సాగిందని తమ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిన గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ సొంత పథకంగా మార్చేసిందని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఎట్లాంటి ప్రమాణాలు పద్ధతులు పాటించకుండా ఇష్టరాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని,సమగ్ర ఇంటింటికి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామసభలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసినా కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే. ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని. ఇందిరమ్మ ఇండ్లను కేటాయింపులు గుట్టు చప్పుడు కాకుండా. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యేలు ఇన్చార్జీలు మంత్రుల సిపరాశులతో .లిస్టు ఫైనల్ చేస్తున్నారు ఇప్పటికే





నియోజకవర్గానికి 3500 చొప్పున లబ్దిదారుల లిస్ట్ ఫైనల్ అయిందని2. రెండవ మూడవ 3.దశ లిస్టు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు ఇందిరమ్మ ఇండ్ల ఎంపికల్లో భారీగా అవినీతి ఆశ్రిత పక్షపాతం చోటు చేసుకున్నాయి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయడం పై పెద్ద ఎత్తున విమర్శలు వ్యతిరేకత రావడం కోర్టు కూడా జోక్యం చేసుకోవడం తో వెనక్కి తగ్గి లాటరీ పద్ధతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగా జీవో నెంబర్ 12 ను తీసుకొచ్చిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకు ఇష్టానుసారంగా ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులకు పాల్పడుతుంది పక్షపాత ఎమ్మెల్యేలకు కూడా అవకాశం ఇవ్వకుండా ఇన్చార్జి మంత్రి ఆమోదంతోనే ఇందిరమ్మ ఇండ్లు ఎంపిక జరగాలని నిర్బంధంలో పెట్టింది ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ పదకంగా. పూర్తిగా కాంగ్రెస్ పార్టీ సొంత పథకంగా అమలు చేసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూనుకుంటుంది ఈ పథకాలలో పారదర్శకతను ప్రమాణాలను పాటించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంటుంది ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో ప్రజాప్రతినిధుల అధికార పార్టీ నేతలు జోక్యాన్ని నివారించాలి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రతిపాదకంగా నిరుపేదలకు ప్రధానేత క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళను గ్రామసభల ఆమోదంతో కేటాయించాలని అధికార యంత్రాంగాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఏకపక్షంగా చేసే ఎంపిక ప్రక్రియను రద్దు చేయాలని ప్రజా పాలన పేరుతో అమలు చేస్తున్న పక్షపాత ఏకపక్ష విధానాలకు షష్టి పలకాలని ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దుచేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులు జరుగుతున్నా అవని అవకతవకలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయ కులు హెచ్ లింగన్న..అఖిల భారత రైతుకుల సంఘం మహ బూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు దేవేందర్ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల. లింగన్న.దంతాలపల్లి సబ్ డివిజన్ చిర్ర యాకన్న డివిజన్ నాయకులు ఇరుగు అనిల్ నక్క యాకన్న ఎస్ కే సాజన్ ఎడ్ల మల్లయ్య దొనకే ఎల్లయ్య రాములు పల్లె రమేష్ ఆకుతోట ఉప్పలయ్య విజయ బుచ్చ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ లక్ష్మయ్యను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు..



**తొలి అక్షరం/నెల్లికుదురు, మే 14:** నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ పోరండ్ల లక్ష్మయ్య ను కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. ఇటీవల జర్నలిస్ట్ లక్ష్మయ్య తల్లి పోరండ్ల ఐలమ్మ అనారోగ్యంతో పరమపదించగా, బుధవారం విషయం తెలుసుకొని మండల పార్టీ అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లతో కలిసి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.నివాళులు అర్పించిన వారిలో నెల్లికుదురు గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నాపురపు యాకయ్యానాయకులు సట్ల యాకయ్య శీలం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రత్యేక బస్సులు

**తొలి అక్షరం/గోదావరిఖని: మే 14:** సరస్వతి నది పుష్కరాలను పురస్కరించుకొని గోదావరిఖని బస్ స్టేషన్ నుండి శ్రీరాంపూర్ కాలనీ, చెన్నూరు మీదుగా కాలేశ్వరం కు ఈనెల 15 నుండి 26 వరకు ప్రతిరోజు ప్రత్యేకంగా 10 స్పెషల్ బస్సులతో 30 ట్రిప్పులు నడుపుచున్నామని డిపో మేనేజర్ ఎం నాగభూషణం తెలిపారు. ఈ మేరకు బుధవారం వారు మాట్లాడుతూ.. నది పుష్కరాల నేపథ్యంలో నడుపుతున్న ప్రత్యేక బస్సులలో మహాలక్ష్మి కూడా వర్తించబడుతుందని పురుషులకు పెద్దలకు 150 రూ.లు పిల్లలకు 80 రూపాయలుగా నిర్ణయించామని ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని భక్తులు గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు మరిన్ని వివరాలకు 9441335701 సంప్రదించాలని డిపో మేనేజర్ పేర్కొన్నారు.

## ఉప్పల్ భగాయత్ లేఅవుట్‌లో ఇద్దరు చిన్నారులు మృతి



**తొలి అక్షరం/మేడ్చల్ మల్కాజిగిరి ఉప్పల్,మే14:** ఉప్పల్ భగాయత్ లో కులసంఘాల భవనానికి కేటాయించిన స్థలంలో తీసిన పిల్లర్ గుంత లలో ఈతకు వెళ్లి మణికంఠ (15) , అర్జున్ (8) అనే ఇద్దరు చిన్నారులు మృతి చెందిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన దంపతులు ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ఉప్పల్ కుర్మానగర్ లో నివాసం ఉంటున్నారు.వారికి ఇద్దరు కుమారులు కాగా,ఒక కుమార్తె. ఇద్దరు అన్నదమ్ములు ఈతకు వెళ్లి గల్లంతు కావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకున్న ఉప్పల్ పోలీసులు హైడ్రా , డిఆర్ఎఫ్ , ఫైర్ సిబ్బంది సాయంతో మృతదేహాలను బయటికి తీసారు.మృతదేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామని ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి తెలిపారు.


## అపర సంజీవనికి ఆశ్రయం కరవు

**తొలి అక్షరం/పెద్దపెల్లి:** అంతర్గాం మండలానికి కొత్తగా కేటాయించిన 108 అంబులెన్స్ వాహనానికి నీడ కరవైంది. ప్రత్యేక షెడ్డు గాని గదులు లేకపోవడంతో చెట్టు నీడలో నిలిపి,సిబ్బంది విశ్రాంతి తీసుకుంటున్నారు.షెడ్డు లేకపోవడం వల్ల వాహనం చెడిపోతుంది. ప్రజలను కాపాడే వాహనం చెడిపోతే ఎలా ఇప్పటికైనా షెడ్ ఏర్పాటు చేసి వాహనం మరమ్మతుకు గురి కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి.




## సర్కార్ బడులలో బోధన అభ్యాసనాలపై ప్రభుత్వం ఫోకస్

- ఉపాధ్యాయులకు ప్రారంభమైన వృత్యాంతర శిక్షణలు
- బోధన అభ్యసనలో సాంకేతిక పరిజ్ఞాన పై అవగాహన
- విద్యార్థుల నమోదు ఏ.ఐ వినియోగంపై ప్రత్యేక దృష్టి








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే14:** విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులు దానికి అనుగుణమైన రీతిలో విద్యా బోధన పద్ధతులు అవలంబించాలసిన విధానాలు బోధన పద్ధతుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని బోధకుడు విద్యార్థులకు సులభతరంగా విషయ అవగాహన కల్పించే విధంగా వ్యూహాత్మక మైన బోధనను లకు అనువైన విద్యా లక్ష్యాలు అభ్యసన సామర్ధ్యాలను మెరుగుపరిచే విధంగా ఇందుకు అవసరమైన సరళీకృత బోధన పద్ధతుల అవలంబించే ఎందుకు ప్రత్యేకంగా ప్రభుత్వ యాజమాన్యాలల్లోని పాఠశాలల విషయ బోధకులు కు వృత్యాంతర శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులతో పాటు తరగతి గదిలో బోధనకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునే విధంగా ఇంటరాక్టివ్ ప్యానెల్ బోర్డ్ వినియోగము తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహకారంతో విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలను మెరుగుపరిచేందుకు సరళీకృత విద్యాబోధన విధానాలను ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణా తరగతులు దోహదపడతాయని ఉపాధ్యాయ వర్గాల్లో చర్చ కొనసాగుతుంది.

### అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు వ్యూహాత్మక బోధన:

విద్యా విధానంలో తరగతుల వారిగా ఉండవలసిన విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలు అనుకున్న స్థాయిలో లేక పోతున్నాయి అన్న సందేహాలు జాతీయ రాష్ట్రస్థాయి సర్వేల ఆధారంగా అవగతం అవుతున్నాయి.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకోవడం వంటి అంశాల్లో ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని ప్రభుత్వం భావిస్తుంది అనుగుణంగా ఉపాధ్యాయులు ఖచ్చితమైన బోధనా వ్యూహాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే బోధన పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవడం వలన విద్యార్థులు అభ్యసనం పై ఆసక్తి పెంచుకునే విధంగా కనీస సామర్థ్యాలను పెంపొందించు కోవడానికి వీలుగా ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు విషయ బోధకులు కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక శిక్షణా తరగతులు కొనసాగుతుండడం విశేషం.

### ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిందే:

విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యా విషయ పరిజ్ఞానాన్ని సరళి కృతం చేయడానికి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దిశగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల కు అనువుగా ఉన్న పాఠ్య ప్రణాళికలతో ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసే విధంగా పటిష్టమైన విద్యా వ్యవస్థను నెలకొల్పడానికి అవసరమైన వనరుల వినియోగంతో బోధన లక్ష్యాలను సామర్థ్యాలను అభ్యాసకులు లో కల్పించడానికి అనువైన విద్యా విధానాలను రూపొందించడానికి ప్రభుత్వం విద్యా కమిటీని కూడా ఏర్పాటు చేసిన సంగతి విధితమే.చాలావరకు ప్రభుత్వ పాఠశాలలు మౌలిక వసతులను కలిగి విశాలమైన స్థలంలో బోధనకు అనువైన తరగతి గదులు సాంకేతికత కలిగినటువంటి ఇంటరాక్టివ్ పానల్ బోర్డు లు కంప్యూటర్లు క్రీడా సామాగ్రి తదితర విద్యార్థులకు అవసరమైన సదుపాయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యార్హతలు కలిగినటువంటి అనుభవజ్ఞులైన విషయ బోధకులు ఉన్నప్పటికీ కారణాలేవైనా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులను ఆకర్షించే రీతిలో కొంతమేర వెనుకబడి పోతున్నారా అని సందేహం కలగక మానదు ఈ క్రమంలో ప్రభుత్వం స్థానికంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలను విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచే విధంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను నియమించడంతో పాటు బాధ్యతాయుతమైన టు వంటి ప్రభుత్వ పాఠశాల వైపు విద్యార్థులను ఆకర్షించే విధంగా ఉపాధ్యాయులు ఉత్తమమైన బోధన అభ్యసన లతో పాటు సహ పాఠ్య కార్యక్రమాలను నిర్వహిస్తుండటం గమనార్హం

### ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను గుర్తించాలి:

ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్యాబోధన పౌష్టిక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం నోటు పుస్తకాలు స్కూల్ డ్రెస్సులు ఆట వస్తువులు విశాలమైన ఆట స్థలాలు ఉండడం సాంకేతికతను ఉపయోగించుకొని మెరుగైన విద్యా బోధన క్రీడలు విద్యార్థుల ఆరోగ్య విద్యా సంస్కృతిక కార్యక్రమాలు తదితర ఉపయోగపడే అనేక అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తుండటం నీటి సదుపాయం శానిటేషన్ వ్యవస్థ లాంటి ఎన్నో విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడే వ్యవస్థలు అనేకం ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటున్నాయి కాబట్టి ప్రస్తుత విద్యా సంవత్సరం నుండైనా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు యువజన సంఘాలు తదితరుల సహకారంతో పాటు స్థానికంగా ఉండే విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించే విధంగా స్వచ్ఛందంగా ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

– (దాడిశెట్టి )

## పసునూరి దయాకర్ తనయుని వివాహ వేడుకలో చిరకాల మిత్రుల కలయిక



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే14:** పసునూరి దయాకర్ ద్వితీయ పుత్రుని వివాహం ఒక ప్రత్యేకమైన వేడుకగా నిలిచింది.ఈ వేడుకలో చిరకాల మిత్రులు పింగళి వెంకటేశ్వర రావు,మందకృష్ణ మాదిగలు చాలా కాలం తర్వాత ఒకరినొకరు కలుసుకున్నారు.వారిద్దరూ హృదయపూర్వకంగా కౌగలించుకుని గతంలో కలిసి గడిపిన సమయాలను, పోరాటాలను, అనుభవాలను తలచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.వారి ముఖాల్లో ఆనందం, చిరునవ్వు,ఉద్వేగం అన్నీ కలగలిసిన భావాలు కనిపించాయి.ఆ క్షణం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను స్పర్శించింది.పింగళి వెంకటేశ్వర రావు, మందకృష్ణ మాదిగలు ఇద్దరూ ప్రజా ఉద్యమాల్లో కలిసి పనిచేశారు.వారిద్దరూ గతంలో కలిసి గడిపిన మధురమైన క్షణాలను గుర్తు చేసుకున్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలి


- ఆప్ జాతీయ నాయకులూ, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే
- మే 31న ఆప్ యాక్టీవ్ వాలంటీర్లు రాష్ట్ర స్థాయి సమావేశం
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ వెల్లడి

**తొలి అక్షరం/హైదరాబాద్, మే 14:** తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ సత్తా చాటాలని, ఈ మేరకు ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆప్ జాతీయ నాయకులూ, తెలంగాణ రాష్ట్ర బాధ్యులు, మాజీ ఎమ్మెల్యే దిలీప్ పాండే సూచించారు. ఢిల్లీ ఆప్ కేంద్ర కార్యాలయంలో బుధవారం తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు–అనుసరించవలసిన వ్యూహాలు, పార్టీ బలోపితంపై ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, ఆప్ రాష్ట్ర నాయకులూ విజయ్ మల్లంగి, మహమ్మద్ సోహైల్ లాతో దిలీప్ పాండే చేర్చించారు. ఈ తెలంగాణాలోని అన్ని జిల్లాలలో ఆప్ శాఖలు బలంగా ఉన్నాయని, ఈసారి జెడ్.పి.టి.సి స్థానాలతోపాటు ఏం.పి.టి.సి, గ్రామాల్లో సర్పంచ్, వార్డ్ మెంబెర్ పదువులకు పోటీ చేయాలనీ దిలీప్ పాండే కోరారు. దేశానికి ప్రమాదకరంగా మరీనా బీజేపీని తెలంగాణలో చిత్తూ చేయాలనీ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత దేశ ప్రజలు ఇచ్చిన హామీలను ప్రచారం ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా చెప్పారు. తెలంగాణాలో ఆప్ కు కొంత పట్టు ఉన్న దానిని మరింత పటిష్టం చేసుకోవాలన్నారు. మారిన పరిస్థితుల దృష్ట్యా రాష్ట్రంలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలకు పోటీ చేస్తామన్నారు. ఈ మేరకు రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందించిందని, స్థానిక సంస్థల ఎన్నికలపై ఈనెల 31న ఆప్ యాక్టీవ్ వాలంటీర్లు రాష్ట్ర స్థాయి సమావేశం హైదరాబాద్ లో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ఆప్ శ్రేణులు హాజరౌతారని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.



# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్

78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ -ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది.
కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. "తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి" అని ఒకరు, "విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ" అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.








## ఓటీటీలోకి హిట్ 3..


యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

## లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్



ప్రముఖ నటుడు రామ్ చరణ్‌ను లండన్‌లో ప్రముఖ బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్ కలిశారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని అక్కడి ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్ కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బ్రిటిష్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా ఐదుసార్లు, కామన్వెల్త్ ఛాంపియన్‌గా నాలుగుసార్లు గెలిచిన బాక్సర్ జూలియస్ ఫ్రాన్సిస్ మంగళవారం రామ్ చరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాక్సింగ్ బెల్ట్‌ను తన భుజంపై వేయమని రామ్ చరణ్‌ను జూలియస్ కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని స్వయంగా చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చరణ్ సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకార, తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వివాదంలో చిక్కుకున్న 'డీడీ నెక్ట్స్ లెవల్' చిత్రం




ప్రముఖ తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్' వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది.
అయితే, ఈ చిత్రంలోని కిస్సా 47 పాట హిందువుల ఆస్తిక భావాలకు, తిరుమల శ్రీవారిని అవమానించేలా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సేలంకు చెందిన బీజేపీ లీగల్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిస్సా 47 పాటలో వాడిన 'గోవింద గోవింద' అనే పదాలు తిరుపతి ఏడుకొండలలో భక్తులు ఆరాధించే పవిత్ర స్వామికి సంబంధించినవని, పాటలో ఈ పదాలు ఉపయోగించడం హిందూ సంప్రదాయాన్ని దూషించే విధంగా ఉందని, భక్తి గీతాలలో ఉపయోగించే పవిత్రమైన పదాలకు అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వివాదంపై తాజాగా నటుడు సంతానం స్పందించారు. తాము ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా తీయలేదని ఆయన అన్నారు. అలా ఉంటే తమకు సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చి ఉండేది కాదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి అన్ని విధాలుగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది కనుక తాము సినిమాను ఎప్పుడెప్పుడు విడుదల చేద్దామా అని ఎదురు చూస్తున్నామని తెలిపారు. సెన్సార్ బోర్డు నిబంధనలకు అనుగుణంగానే సినిమాను రూపొందించామని, ఏ ఒక్కరి విషయంలోనూ తప్పుగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. తాము రోడ్డున పోయే ప్రతి ఒక్కరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆరోపణలు చేసే వారిని ఉద్దేశించి ఘాటుగా బదులిచ్చారు.

## బాలీవుడ్ లో కీర్తి సురేష్‌కి మరో బంపర్ ఆఫర్!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి %-%బేబీజాన్%-% తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది.
ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపత్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. %-%సెక్టార్ 36%-% ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు.ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం. మొత్తానికి అమ్మడికి తొలి సినిమాతో వైఫల్యం ఎదురైనా అవకాశాల పరంగా జోరందుకుంటుంది. ఇదే తరహాలో శ్రీలీల కూడా వరుస ఛాన్సులందుకుంటుంది.
తొలి సినిమా రిలీజ్ కు ముందే రెండు..మూడు ప్రాజెక్ట్ లు రెడీగా చేతిలో పెట్టుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా ఈ మధ్య కాలంలో సౌత్ భామలకు పెద్ద పీట వేస్తున్నారు. ట్యాలెంటెడ్ బ్యూటీలకు అవకాశాలు కల్పించడానికి ముందుకొస్తున్నారు. మునుపటి పరిస్థితికి పూర్తి భిన్నమైన సన్నివేశం బాలీవుడ్ మార్కెట్ లో కనిపిస్తోందిప్పుడు.

## 'కింగ్‌డమ్' విడుదల వాయిదా..




తిన్ననూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కింగ్‌డమ్'. తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మే 30వ తారీఖున విడుదల కావాల్సిన ఈ సినిమా జులైకు వాయిదా పడింది. ఈమేరకు ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. మే 30వ తేదీ నుంచి జులై 4కు 'కింగ్‌డమ్'ను వాయిదా వేసిన విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "మా 'కింగ్‌డమ్'ను మే 30వ తేదీకే తీసుకు రావాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రచారం చేయడం, ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేశాం. జులై 4న చిత్రాన్ని విడుదల చేస్తాం" అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేర్కొంది. థియేటర్లలోకి 'కింగ్‌డమ్' ఆలస్యంగా వచ్చినా అభిమానులతో పాటు ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన ఈ మూవీ స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. దాంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. విజయ్ సరసన హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.